Regd. No.
H NL. 18
సంపుటి: 56
సంచిక: 3

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు ... రామమూర్తి

18-1-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

సీట్ల సర్దుబాటు చర్చలకు నాయుణ్ణి బి. జె. పి. పిలువలేదా?



శాసనసభ ఎన్నికలలో సీట్ల సర్దుబాటుకు సంబంధించి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు దివ్యశాంతి చూపుతుండడంతో ఇంతకాలంగా ఆయనను సమర్థిస్తున్న మిత్రపక్షాలు అయోమయంలో పడిపోయాయి. శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీతో పొత్తు కుదుర్చుకుని కనీసం వందసీట్లకైనా పోటీచేయాలని మిత్రపక్షాలు అనుకున్నాయి. అయితే ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కొన్ని పార్టీలని మహా అయితే సీట్లకు మించి మిత్రపక్షాలకు వదిలేటట్లు లేనని అంటున్నందువల్ల మిత్రపక్షాలు తెలుసుకోలేకపోతున్నాయి. కనీసం కొంద అప్పటి ప్రతిపక్షవర్గాలలో అంతో ఇంతో బలం పార్టీ కార్యకర్తలు కలిగిన కమ్యూనిస్టుపార్టీలు అందరికంటే ముందుగా హైదరాబాదులో 27 స్థానాలు కావాలని ఒప్పందం కుదుర్చుకోవడంతో మిత్రపక్షాలలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు మరింత ఇరుకున పడ్డాయి.

కమ్యూనిస్టులు అంగీకరించినప్పటికి జనతా, బి. జె. పి. పార్టీలు మాత్రం రామారావు ఇవ్వజూపిన స్థానాలకు అంగీకరించకపోవడంతో చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఇప్పుడీ రెండు పార్టీలు కలిసి మార్క్సిస్టుపార్టీని దువ్వుతున్నాయి. మార్క్సిస్టుపార్టీ కనీసం ఎవరితో సంప్రదించకుండా ఆదరబాదరగా వెళ్ళి తెలుగుదేశంతో ఒప్పందం కుదుర్చుకోవడంతో ...

సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండగలిగే కమ్యూనిస్టులు రామారావుకు దగ్గరవడంతో బి. జె. పి. నాయకులు కొంత అయోమయానికి లోనయ్యారు. జనతా పార్టీ 25 స్థానాలు అడగగా రామారావు మూడులేక నాలుగు ఇవ్వడానికిమాత్రమే సంసిద్ధత ప్రకటించారు. ఇందుకు జనతా నాయకులు, కార్యకర్తలలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. జనతాపార్టీ అండ లేకపోతే రామారావు తిరిగి అధికారంలోకి రావడం అసాధ్యమయ్యేదని; మిత్రపక్షాలన్నింటికి 12, లేక 15 పోస్టుల స్థానాలు ఇస్తూ తమకు ఉదారంగా ఇవ్వజూపడం అవమానించడమేనని వారు భావిస్తున్నారు. అవసరమైతే తెగదెంపులు చేసుకొని స్వతంత్రంగా పోటీచేయాలని వారు అనుకుంటున్నారు.

బి జె పి కూడా 25 స్థానాలు కావాలని ముఖ్యమంత్రిని అడగగా ఆయన 11 మాత్రమే ఇవ్వడానికి ఇష్టపడ్డారు. రామారావు తిరిగి అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో సహాయపడ్డామని బిజెపి నాయకులు, కార్యకర్తలుకూడా అంటున్నారు. రామారావు 11 స్థానాలుమాత్రమే ఇస్తే ఎట్టి పరిస్థితులలో అంగీకరించకూడదని, పార్టీకి తగిన కేడర్ ఉన్నందువల్ల విడిగా పోటీచేయడం మంచిదని వారు అభిప్రాయపడుతున్నారు. కనీసం 20 సీట్లయినాయిస్తే పేరికి సంతృప్తి కలిగేట్లు కనపడుతున్నది.

బి. జె. పి. చర్చలలో ఆపార్టీ లెజిస్లేచర్ విభాగం మాజీనాయకుడైన వెంకయ్యనాయుడు పాల్గొనకపోవడం పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. వెంకయ్యనాయుడు పార్టీ నాయకులు తెలుగుదేశంతో చర్చలకు కావాలనే పిలవలేదని తెలుస్తున్నది. లోక్ సభ ఎన్నికలలో సర్దుబాట్ల విషయంలో వైస్ చైర్మన్ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి ఆయనపై చేసిన ఆరోపణలకు సంబంధించి తెలిసిందే. ఆశ్చర్యంగా వెంకయ్యనాయుడు తెలుగుదేశంలో ఆయన అనుచరులు కొందరిని చేర్పించి వారికి శాసనసభ టిక్కెట్లు ఇప్పిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. బి. జె. పి. తో ఆయన సంబంధాలు క్రమేపీ దెబ్బతింటున్నాయి.

‘బి. జె. పి. నా రాజకీయ వూపిరి’

వెంకయ్యనాయుడు

'జమీన్ రైతు' ఈ వంచిక హైదరాబాదు విలేఖరి తెలుగుదేశంతో సీట్ల సర్దుబాటుకు సంబంధించి బి. జె. పి చర్చలలో శ్రీ ఎం. వెంకయ్యనాయుడు పాల్గొనకుండడాన్ని గూర్చి వ్రాస్తూ ఆయన చివరకు తెలుగుదేశంలో చేరబోతారేమోనని వస్తున్న పుకార్లను గూర్చి నెల్లూరులో వున్న వెంకయ్యనాయుడుగారిని 17 తేదీ అడుగగా ఆయన నిశితంగా ఖండించారు. "బి జె పి నాకు రాజకీయంగా వూపిరివంటిది. నేను దాన్ని వదిలిపోయే ప్రశ్నే వుదయించదు" అన్నారాయన. అంతేకాదు "నా అభిప్రాయాలకు ఆశయాలకు అనుగుణమైన పార్టీ దేశంలో బి జె పి తప్ప మరొకటిలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

తెలుగుదేశంతో చర్చలలో తాను పాల్గొనక పోవడానికి ప్రత్యేక కారణమేమీ లేదంటూ, పార్టీ అధ్యక్షుడు శ్రీ చలపతిరావుకూడా పాల్గొనని విషయం గుర్తుచేస్తూ, తమపార్టీ ఏకైక దర్శకత్వం ... గారు లక్ష్మణ గారలు మాత్రం పాల్గొంటున్నారని వెంకయ్యనాయుడు చెప్పారు. తమది క్రమశిక్షణగల పార్టీ అని, చర్చలలో ఎవరు పాల్గొన్నా ఎవరు పాల్గొనకపోయినా నిర్ణయానికి తామంతా బద్ధులమవుతామని వెంకయ్యనాయుడుగారు చెప్పారు. పార్లమెంటు ఎన్నికల

—కొరవ 12 పేజీలో

తె దే తో సీట్లసర్దుబాటు చర్చలకు వెంకయ్యనాయుడిని ఎందుకు పిలవలేదని బి జె పి నాయకులను అడిగితే ఎందుకు పిలవాలన్నట్లు తెలుగుదేశంతరపున మాట్లాడడానికి ఎన్. టి. రామారావు ఉపేంద్రలు వుండగా మళ్ళీ వెంకయ్యనాయుడిని ఎందుకు తీసుకుపోవాలి అని అన్నారు. ఈ పరిస్థితుల్లో వెంకయ్యనాయుడు బి. జె. పి. లో కొనసాగే విషయం అనుమానమే. శాసనసభ ఎన్నికల సందర్భంలో ఆయన తె. దే. లో చేరితే ఎవ్వరూ ఆశ్చర్యపోవలసిన అవసరంలేదు. ఎందుకంటే తెలుగుదేశం అధికారంలోకి వచ్చినప్పటినుండి వెంకయ్యనాయుడు ప్రజాసమస్యలపై మాట్లాడం తగ్గించారు. తె. దే. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక చర్యలను విమర్శించడంలోకూడా వెంకయ్యనాయుడు బాగా వెనుకబడిపోయాడు. అందువల్ల తెలుగుదేశంలో చేరడానికి ఆయనకు అనువైన వాతావరణం ఎప్పటినుంచో నెలకొని ఉన్నదని అంటే అతిశయోక్తి కానేకాదు.

ఈనెల 16, 17 తేదీలలో తెలుగుదేశంతో బి జె పి, జనతాపార్టీలు ఢిల్లీలో తిరిగి చర్చలు జరపనున్నాయి, బహూశా సంతృప్తికరమైన రీతిలో ఒప్పందం కుదరవచ్చునని అనుకుంటున్నారు.

——

హైదరాబాదులేఖ

దేశంతో 12సీట్లకు ఒప్పందం కుదుర్చుకో వడంవల్లమిగతాపార్టీలు తెలుగుదేశంతో బేరం ఆడే శక్తి కోల్పోయారని వారు విమర్శిస్తున్నారు. సి పి ఐ. కూడా ఇదే రకమైన విమర్శచేస్తున్నది. సంతృప్తికరంగా ఒప్పందం కుదరకపోతే తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా స్వతంత్రంగా పోటీ చేయాలని సి.పి.ఐ నాయకులు అనుకున్నట్లు తెలుస్తున్నది. అయితే సి. పి. ఎం. అందరికంటే ముందుగా వెళ్ళి హడావిడిగా ఒప్పందం కుదుర్చుకోవడంతో ఆ మొక్క తంతు విడిపోతే ఇందిరా కాంగ్రెస్ కు సహాయపడడానికిగాను మిత్రపక్షాలనుంచి విడిపోయిందని సి. పి. ఎం. ప్రచారం చేస్తుందని భయపడి సి. పి ఐ. నాయకులు విధిలేక 15 సీట్లతో సరిపెట్టుకున్నట్లు చెబుతున్నారు.



ఆర్డినెన్సును తిరగా జారీచేసే అధికారం గవర్నరుకు లేదు

అట్లా చెయ్యడం రాజ్యాంగాన్ని దగాచేయడమే!

గ్రామోద్యోగ వ్యవస్థను రద్దుచేయు టకు గాను గతసంవత్సరము జనవరిలో గవర్నరు మొదటిసారిగా ఆర్డినెన్సు జారీ చేసినారు. అదే ఆర్డినెన్సు తిరిగి జనవరిలో జారీ చెయ్యబడినది. మరల దానిని జారీ చెయ్యవలసినదిగా రాష్ట్ర మంత్రిమండలి గవర్నరుకు సలహా యిచ్చింది. ఆ సలహాను గవర్నరు పాటించక నిరాకరించారు.

మన రాజ్యాంగపు 123వ ఆర్టికలు క్రింద రాష్ట్రపతికి, 213వ ఆర్టికలు క్రింద గవర్నరుకు ఆర్డినెన్సులు జారీ చేసే అధికారము కలదు. గవర్నరుకు గల ఈ అధికారము స్వతంత్రానికి పూర్వము 1935వ సంవత్సరపు భారత దేశ ప్రభుత్వ చట్టములోని 88వ సెక్షను క్రింద సంక్రమించినది. శాసన సభలు సమావేశంలో లేనప్పుడు అత్యవసరమైనదని తీసికొనవలసిన చర్యకు ఏర్పడిన పరిస్థితిలో గవర్నరు ఆర్డినెన్సును జారీచెయ్యవచ్చును. ఆర్డినెన్సు పరిమిత కాలము వరకే అమలులో వుంటుంది. శాసనసభలు సమావేశమైన ఆరువారాల లోపల ఆ విషయాన్ని గురించి శాసన సభల ద్వారా శాసనాన్ని చెయ్యవలసి వుంటుంది. అంతేకాని ఒకే విషయాన్ని గురించి ఆర్డినెన్సు తరువాత ఆర్డినెన్సు జారీచెయ్యకూడదు. అలా చెయ్యడము ఆర్డినెన్సులద్వారా పరిపాలన కొనసాగించడమౌతుంది. రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశము అదికాదు. అది ప్రజాస్వామ్య విధానానికి భిన్నము.

ఈ విషయాన్ని గురించి 1949లో అప్పటి తూర్పు పాకిస్తాను ఢాకా హైకోర్టు తమిజుద్దీన్ అహమద్ కేసులో క్రిందివిధముగా తీర్మానించి యున్నది. 'ఈ చట్టముక్రింద ఆర్డినెన్సు నిర్ణీతకాలము తరువాత రద్దుకావలసి వస్తే, 88వ సెక్షను కింద ఒక ఆర్డినెన్సును మరియొక ఆర్డినెన్సు ద్వారా పొడిగించుటకు వీలులేదు. అట్లు కాని యెడల ఆర్డినెన్సుల ద్వారా పాలన నిరంతరంగా కొనసాగించవచ్చును.' పై సిద్ధాంతము రాజ్యాంగము క్రింద గవర్నరు జారీచేసే ఆర్డినెన్సులకు సైతము వర్తిస్తుంది.

1975లో పాట్నా హైకోర్టు వదురా ప్రిసాద్‌సింగు కేసులో యీ విషయాన్ని గురించియిచ్చిన తీర్పు సైతము పైవాదాన్నే ధృవపరుస్తుంది. "గవర్నరు కాని, ప్రభుత్వముకాని శాసనసభను ప్రక్కకు నెట్టి, వరుసగా ఆర్డినెన్సులను జారీచేస్తూ తద్వారా ప్రభుత్వాన్ని నడిపేటందుకు వీలు లేదు. లక్ష్యమైన మొదటిఅవకాశాన్ని వుపయోగించి ఆర్డినెన్సులోని విషయాన్ని గురించి శాసనసభలద్వారా శాసనాన్ని రూపొందించవలసి వుంటుంది. వరుసగా జారీచేసిన ఆర్డినెన్సుల ద్వారా పరిపాలన కొనసాగడము రాజ్యాంగములో లేదు. దీనిని గురించి రాజ్యాంగనేతల ఉద్దేశము విషయమై యేలాటి అనుమానములేదు."

-ఇదీ ఆ తీర్పు సారాంశం.

గ్రామాధికార్ల ఆర్డినెన్సు వివాదం-రాజ్యాంగరీత్యా పరిశీలన

శ్రీ పి. వి. రమణారెడ్డి

(అడ్వొకేటు)

పూనాలోని గోఖలే ఇన్‌స్టిట్యూటులో ఆచార్యులుగావున్న డాక్టరు డి. సి. వాద్వాయి యీ విషయాన్నిగూర్చి వారి పుస్తకము వ్రాసారు. దానిలో ఆయన దీన్నిగూర్చి విపులంగా చర్చించి గవర్నరుకు ఆర్డినెన్సును తిరిగి జారీ చేసే అధికారములేదని, అట్లు చెయ్యడము రాజ్యాంగాన్ని దగా చెయ్యడమే నని వ్రాసారు. తన గ్రంథరచనకు బీహారు రాష్ట్రములో జారీకాబడ్డ ఆర్డినెన్సులను గురించి పరిశోధన చేశారు. ఆయన అభిప్రాయంను అలహాబాదు హైకోర్టు వాక కేసులో ప్రస్తావించి ఆయన వాదము సరిఅయినదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

మహారాష్ట్రాన్ని యిప్పుడు పాలించేది ఆపద్ధర్మ ప్రభుత్వము అది కొనసాగేటందుకున్న అధికారమునంపరిమితం; గవర్నరు అనుమతిచేతమాత్రమే. ఆపద్ధర్మ ప్రభుత్వాలకిదైనందిన ప్రభుత్వచర్యలను కొనసాగించుటకు మాత్రమే అధికారము కలదు. ప్రభుత్వ విధానాలకు సంబంధించి యేలాటి నిర్ణయాలు చెయ్యరాదు, ఏమార్గాన అయినా శాసనాలు చేసే అధికారము లేదు.

మామూలు పరిస్థితులలో మంత్రి మండలి సలహాను గవర్నరు పాటించవలసివుంటుంది. కాని ఆపద్ధర్మ ప్రభుత్వ విషయము వేరు. 1980లో చరణసింగు ప్రధానిగావున్న ఆపద్ధర్మ ప్రభుత్వానికిగల హక్కును గురించి మదనమురారి కేసులో కలకత్తా హైకోర్టు చెప్పినతీర్పు ఈ సందర్భంలో గమనార్హము.

"రాష్ట్రపతి దైనందిన ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన విషయములో తప్ప వారి సలహాలను పాటించవలసిన అవసరములేదు. ప్రధాని, వేరేయేర్పాట్లు జరిగే అంతవరకు అట్టివిషయాలకు సంబంధించిన నిర్ణయాలు యేమీ చెయ్యరాదు."

సుప్రీంకోర్టు ఎ.కె. రాయి కేసులో ఆర్డినెన్సులను జారీ చేసే విషయాన్ని గురించి చెప్పిన విషయము యిలావుంది. "రాష్ట్రపతిగాని, గవర్నరుగాని జారీ చేసిన ఆర్డినెన్సు శాసనసభల ద్వారా రూపొందించబడిన శాసనములాంటిదే. అద్యక్షపదవి నుండి, ఆ మామూలు శాసనము ఏ విషయాలకు లోబడవలెనో, ఆ విషయాలన్నిటికీ లోబడవలసి వుంటుంది. ఇందునుగూర్చి యేలాంటి సందేహానికి ఆస్కారంలేదు.

ఉత్తమన్యాయస్థానాలతీర్పుల,న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయాల పైవిధంగా వున్నవి. ఏదృష్ట్యా ఒకే విషయాన్ని గురించి వరుసగా ఆర్డినెన్సులు జారీచెయ్యడము రాజ్యాంగానికి వ్యతిరేకము; ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు భిన్నము. ఆర్డినెన్సు జారీచెయ్యమని గవర్నరుకు సలహా యివ్వడము ప్రభుత్వము మామూలుగా ప్రతిరోజుచేసే పని కాదు, అది శాసనాన్ని రూపొందించడమే అవుతుంది. అలాంటప్పుడు ఆపద్ధర్మ ప్రభుత్వంగా కొనసాగుతున్న మంత్రి మండలి గ్రామోద్యోగ వ్యవస్థ రద్దును గురించి అకస్మాత్తుగా ఆర్డినెన్సును జారీ చెయ్యమని గవర్నరుకు సలహా యివ్వటము సబబుగా వున్నదా? ఆ సలహాను గవర్నరు పాటించితీరవలెనా? ఈ విషయాలను పాఠకులే నిర్ణయించగలరు.

పినాకినీ తీరం

జిల్లాలో అన్నగారి తమ్ముడెవరు ?

జిల్లా ముఖ్యమంత్రి ఎన్టీరామారావు గారికి ముఖ్యుడెవరు? తెలుగుదేశంపార్టీ లోని అంతేవాసుల తెర్యవచ్చిన ఈ ప్రశ్నను నాకు వేశారు ఒక అమాయక మిత్రుడు. కాంగ్రెస్ నాయకుల్లోనే ఎవరికి ఎవరు అనుచరులు అనేదే తెలియని వీడికి తెలుగుదేశం సంగతి ఎట్లా తెలుస్తుందండీ?

అసలు ఈ ప్రశ్న ఎందుకు వుదయించిందంటే ఇతర ప్రతిపక్షాలకు ఎవరికి ఏ సీటు అనేది తెలియకుండా సందిగ్ధంలో వున్న సమయంలో మార్కిస్టులు అల్లూరును నిర్ధారణ చేస్తూ ప్రకటించడం ఈ ప్రశ్నకు కారణభూతమైంది. రాష్ట్రంలో పన్నెండు సీట్లూ సి.పి.ఎం.కు కేటాయించబడ్డాయిగదా అనవచ్చు కాని అల్లూరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బెజవాడ పాపిరెడ్డి స్వంత ఇల్లు. అటువంటిదాన్ని ఇంకొకరికి దత్తం చేసేటప్పుడు కనీసం సలహా తీసుకోకపోయినా, ఆయనకు ముందుగా తెల్పనైనా తెల్పాలిగదా? అది కూడా జరగలేదు. అందువల్ల రామారావు వద్ద పాపిరెడ్డి ముఖ్యుడు కాకుండాపోయాడని రాజకీయవాదుల భాష్యం. మొన్న రామకృష్ణ స్టూడియోలో పాచికలు వేస్తున్న కోడానికి అందరు ఎం.పి.ల తోటి పాపిరెడ్డిగారు పోకపోవడం ఆ కిమకతోనే నని రాజకీయ పరిశీలకులు అల్లూరు అభ్యర్థిత్వ సమస్యకు ముడిపెడుతున్నారు. ఇది ఆధారంలేని వూహాగానమే మోపనిపిస్తున్నది.

ఇంకొక పుకారుకూడా. అల్లూరు అభ్యర్థిత్వంకోసం అన్నదమ్ములే పోటీపడ్డారని. ఆ సంకటాన్నుండి బయటపడడానికి పాపిరెడ్డిగారే ఆ సీటును సి.పి.ఎం.కు దానం చెయించారని వదంతి. అది నిరాధారమని, అన్నదమ్ములు ఆ సీటును ఆశించింది నిజమే కాని, దానికోసం పాపిరెడ్డిగారు సి.పి.ఎం.కు ఇప్పించారనడం నిరాధారమని కె.డే. వర్గాలనుండే తెలిసింది. కొవ్వూరు మంత్రి శ్రీ వానుబరెడ్డికివ్వడం విధిలేనప్పుడు, సి.పి.ఎం.కు అల్లూరు అని వాక్యంగావా అని నా అభిప్రాయం. ఏ ఆధారంతో అంటున్నారోగాని, పాపిరెడ్డి ముఖ్యమంత్రికి కాస్త దూరమయ్యారు అనేమాట మాత్రం బలంగానే వ్యాప్తిలో వుంది.

అసలువాళ్ళమీద 'అన్న' కు అంత అభిమానం లేదనేది అందరూ ఎరిగిన సత్యమే. ఉన్న అభిమానమైనా ఎంతపాటి అభ్యర్థిత్వాలివ్వడంలో తెలిసింది.

మంత్రి శ్రీవానుబరెడ్డిగారిమీద ప్రేమ అనుకోగలమా? ఇక్రిగేషన్ సర్కిల్ ఎస్. ఇ. బదిలీ విషయంలో

—కొనసా 10వ పేజీలో

జమీన్‌రైతు

భారత 'దేశం'

లోక్‌సభ ఎన్నికల విజయ పర్యవసానంగా ఏర్పడిన మైకంలో, మతిభ్రమణమో, లేక మరేదైనా ఏమోకాని తెలుగు 'దేశం' పార్టీని భారత 'దేశం' పార్టీగా మే నెంలో మార్చబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రకటించడం ఆయన రాజకీయ అపరిపక్వతకు, అహంకారతత్వానికి, అవాస్తవిక లోకదృష్టికి నిదర్శనమే కాకుండా, హాస్యాస్పదంగా కూడా వుంది.

తనపార్టీకి పార్లమెంటులో 28 స్థానాలు వస్తాయనిగాని, తనపార్టీ ఇతర అన్ని జాతీయపార్టీలకంటే ప్రతిపక్షంలో ప్రథమస్థానం ఆక్రమిస్తుందని కాని రామారావు సైతం కలలోకూడా వూహించివుండరు. రామారావు అదృష్టంవల్ల, జాతీయపార్టీల కర్మంకాలి యాదృచ్ఛికంగా దేశస్థాయిలో ఒక గుర్తింపు లభించింది. అప్రయత్నంగా, అనూహితంగా లభించిన ఆ అవకాశం ఆధారంగా పిచ్చిపిచ్చిపూహలు. ప్రాంతీయ పర్యవసానం అపరిణత రాజకీయ మనస్తత్వాన్ని దాటుతుందే కాని, విజ్ఞతను ఏమాత్రం చాటదు. ఈసారి ప్రతిపక్షాలన్నిటికీ కలిపి వచ్చిన సీట్లు వస్తే, అందులో కొంచెం ఎక్కువగా నాలుగోవంతు మాత్రమే పొంది తెలుగుదేశం ఇంత ఆర్భాటం చేయడం మొరటుగా చెప్పాలంటే కోతికి కొబ్బరికాయ దొరికిన చందంగా వుంది. గతవర్యాయం సి. పి. ఎం. ఇంతకంటే ఎక్కువస్థానాలు పొందింది. ప్రధాన ప్రతిపక్షమైంది. అప్పుడు ఆపార్టీ మిడిసిపడలేదే! నేలవిడిచి సాము చేయలేదే!! ఆకాశ హర్మ్యాలు నిర్మించలేదే!!! ఒక్క మార్క్సిస్టు పార్టీయే కాదు. ఇతర అన్ని ప్రతిపక్షపార్టీలు ఎక్కువసీట్లు పొందినప్పుడు కూడా విర్రవీగలేదు. అవి అనుభవము, సిద్ధాంతపరంగా విశ్వాసము కలిగిన నాయకత్వాలు, దేశమంతటా విస్తరించిన రాజకీయపార్టీలు; గంభీరోపన్యాసకతన్న సిద్ధాంతాలు లేనివారు, జీవితమంతా నటనావృత్తిలో గడిపిన ఒకవ్యక్తికి వంటబట్టిన ప్రాంతీయపార్టీ ఇది. ఆపార్టీకి, ఆనాయకుడు, ఈపార్టీకి, ఈ నాయకునివద్ద ఏమీ లేదు.

తెలుగుదేశం పెట్టిన వుద్దేశ్యంవేరు; ఢిల్లీ వడివీధుల్లో అంధ్రుల ఆత్మాభిమానం వీలువేసినా దోచుకోబడుతున్నదని, జారిపోతున్న ఆత్మాభిమానాన్ని కాపాడడం తన, తనపార్టీ లక్ష్యమని ఆయన నినాదం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పూర్వప్రాభవాన్ని పునరుద్ధరించి, దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడడం తెలుగుదేశంపార్టీ లక్ష్యమన్నారు. కేంద్రం రాష్ట్రాలను తనఖాలుగా మార్చివేసిందని, రాష్ట్రానికి స్వయంప్రతిపత్తి సాధించడం తన నినాదమన్నారు. ఈవిధంగా ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టి, కేంద్ర మీద విషంక్రక్కి తనస్వార్థాన్ని సాధించుకున్నాడు. కాపాడుకున్నాడు కాని రెండేళ్ళపాటుకూడా పార్టీని సమైక్యంగా నిలుపుకోలేకపోయాడు; ప్రభుత్వాన్ని నిర్వహించలేకపోయాడు; ప్రజలకుచేసిన వాగ్దానాలను నెరవేర్చలేకపోయాడు, ఎన్నికలలో విజయంతప్ప తక్కిన అన్ని విషయాల్లో విఫలతే రామారావుగారి నాయకత్వపు ఈరెండేళ్ళ చరిత్ర.

అటువంటి రామారావు తెలుగుదేశాన్ని వుద్ధరించడం పూర్తి అయినట్లు, భారతదేశం మరమ్మత్తుకు ఢిల్లీకి మకాం మారుస్తానంటున్నాడంటే ఆయన సాహసానికి ఆశ్చర్యం కలుగుతుంది. జాతీయస్థాయిలో ఆయన 'భారతదేశం' కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమట. దేశ జాతి సమైక్యత ఆయన పార్టీ లక్ష్యమట. అన్నిరాష్ట్రాల అభివృద్ధి ధ్యేయమట, పార్లమెంటులోతనసభ్యులొక్కొక్కరు ఒక్కొక్కరాష్ట్రాన్ని దత్తతచేసుకొని వాటి పురోభివృద్ధికి కృషిచేయాలట. ఒక్కమాటలో చెప్పాలంటే తనపార్టీకి ప్రాంతీయ రూపాన్ని మార్చి, జాతీయతొడుగు తొడగాలనేది ఆయన సంకల్పం.

అది నగటకల కాకతప్పదనేది భవిష్యత్తు రుజువు చేయగలదనుకోండి; రామారావుగారు ఆత్మాభిమానమని, అదని ఇదని తెలుగు ప్రజలను మభ్యపెట్టి, ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజలను పెడత్రోవపట్టించి అధికారానికి వచ్చి ఈనాడు వది పార్లమెంటు సీట్లుతన్నేవరికి భ్రమపడిపోయి భారత'దేశం' అండా పట్టుకున్నాడంటే తెలుగువారిని ఎంత తెలివితక్కువవారిని చేస్తున్నాడో, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మోసం చేస్తున్నాడో ఇప్పుడే రుజువవుతున్నది. చిత్రరంగంలో రామారావుగారి అభిమాన అవతారం "బ్రహ్మంగారు"; రాజకీయాలలో తాజావేషం "భారతదేశం" రామారావుగారి వేషాలమారి, ప్రమాదకర, వంచనపూరిత రాజకీయాలను సామాన్య ప్రజలు అవగాహన చేసుకోవడం రాష్ట్రశ్రేయస్సుకు అవసరం.

బందిపోట్లకు బలైన కుటుంబాలు వీధులపాలు కావలసిందేనా?

నెల్లూరుకు నాలుగు కిలో మీటర్ల దూరంలోని పడుగుపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జిపై బందిపోట్ల కిరాతక కాండకు బలైపోయిన నిర్భాగ్యుల కుటుంబాలను ప్రభుత్వం ఏ సహాయమూ చేయకపోవడం విచారకరం.

ఈ పైశాచికకాండలో హతమైపోయిన ముగ్గురిలో ఒకరి కుటుంబం మరీ పేదది. జీవనాధారం కోల్పోయి, వారు దిక్కులేని స్థితిలో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం ఎవరూ కోరకుండానే కనికరంతో వారిని ఆదుకొనివుండాలి; కానీ ఇప్పటివరకు అటువంటి ప్రయత్నమే జరగడంలేదు.

పార్లమెంటు ఎన్నికల సమయంలో, పార్టీ కక్షలకు ఒక తెలుగుదేశం ఎమ్మెల్యే హత్య కావించబడితే, ఎన్. టి. ఆర్. హెలికాప్టరెక్కి వెళ్ళి చూసి రావడమే కాక పెద్దమొత్తంలో ఆర్థిక సహాయం చేశారు.

తుఫానువంటి ప్రకృతి వైపరీత్యాలకు నిస్సహాయంగా బలయ్యే నిర్భాగ్యుల కుటుంబాలను ఆదుకుంటున్నారు. అన్న దిగిపోయినప్పుడు, వీరావేశంతో అల్లర్లకు దిగి పోలీసు కాల్పులలో నిహతులైనవారిని, "ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమ వీరులుగా" పరిగణించి పదేసివేలు పంచిపెట్టారు.

ఆ పరిస్థితులలో ప్రభుత్వం అనవసర

తకు, శాంతిభద్రతలు కాపాడలేని చేతకానితనానికి అన్యాయంగా ఆహుతైన అమాయకులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తున్నది? మానవతాదృక్పథంతోనైనా నెరవేర్చవలసిన బాధ్యతను ఎందుకు విస్మరిస్తున్నది? తనకోసం ప్రాణాలర్పించినవారిని అక్కునచేర్చుకోవడం, తన వైఫల్యానికి బలిపశువులైనవారిని ఉపేక్షించడం న్యాయం కాదు.

ప్రభుత్వంనరే. కలెక్టర్‌గారైనా బాధితుల కుటుంబాలు నరివీధిపాలుకాకుండా కాపాడకూడదా? ఆమె సిఫార్సుచేస్తే ప్రభుత్వం కాదంటుందా?

నెల్లూరు —ఆర్. వి. సుబ్బారావు

ఊరందరిదీ ఒకదారైతే...

....ఉలిపికట్టెది వేరొకదారి అట. 18 తేది రాత్రి టెలివిజన్లో పార్లమెంట్ ముందున్న సమస్యలు అనేకార్యక్రమం టెలికాస్ట్. ఈకార్యక్రమంలో పాల్గొన్న అన్నిపార్టీల వక్తలూ దేశసమస్యలు, వాటిపట్ల తమ అభిప్రాయాలు చెప్పారు. కానీ తెలుగుదేశం నాయకుడు ఉపేంద్ర మాత్రం, ఇందిరాగాంధీహత్య, ప్రభుత్వ వైఫల్యం అనే సమస్యపైనే తమ పార్టీ దృష్టి కేంద్రీకరిస్తుందని సెలవిచ్చారు. దేశంకోసం మరణించిన అమహానాయకురాలి పరిపాలనపై విమర్శ విసిరారు. ఉలిపికట్టెలాగే వ్యవహరించారు. కనీసం పంజాబ్ సమస్యకు తాము సూచించే పరిష్కారం ఏమిటోకూడా చెప్పలేదాయన.

ఈ కార్యక్రమం చూసిన తర్వాత అనిపించింది. అక్కడి బలిస్తాన్ వాదులకు, ఇక్కడి తెలుగువాదు వేర్పాటు

—కొనసా 11వ పేజీలో

రక్తమిచ్చినా తీసుకునేవారేరి?

పెద్దాస్పత్రిలో రక్తం లేకుంటే ఏమి చేయాలని ఒక జాబిగుంటె (జనవరి 11 తేది) చేసిన దీనాలాపన ప్రతిఒక్కరినీ కదిలిస్తుంది. అయితే ఈ పరిస్థితికి పెద్దాస్పత్రి డాక్టర్లదే బాధ్యత తప్ప, రక్తదాతల దోషంలేదు.

పెద్దాస్పత్రిలో పేరుకు ఒక బ్లడ్ బ్యాంక్‌వుంది. అయితే అదెప్పుడూ ఖాళీయే; దాని బాగోగులు విచారించే నాధుడులేరు. ఎవరైనా స్వచ్ఛందంగా రక్తదానం చేయబోతే, పట్టించుకునే దిక్కులేదు. నిర్లక్ష్యంగా, నిర్లక్ష్యంగా ప్రవర్తించి దాతలను నిరుత్సాహ పరుస్తున్నారు.

టౌనులో రక్తదానాన్ని ఒక ఉద్యమంగా నడిపే సేవాసంస్థలున్నాయి. వారికెవరికీ పెద్దాస్పత్రితో సంబంధం లేదు. వారి సేవలను మిషనరీ ఆస్పత్రులు, ప్రైవేటు నర్సింగుహోంలు వినియోగించుకుంటున్నాయి. పెద్దాస్పత్రి డాక్టర్లలో ఎవరైనా వీరితో సంబంధాలు ఏర్పరచుకుంటే, బ్లడ్‌బ్యాంకు ఖాళీగా వుండే పరిస్థితిరాదు, రక్తం కొరత ఎదురుకాదు. రక్తదాతలు తమంతట తాముగావెళ్ళి దానం చేసినప్పుడు, డాక్టర్ల నిర్లక్ష్యంవల్ల ఆ సేవాభావం, సామాజిక బాధ్యతలపట్ల గౌరవం ఏర్పడనంతవరకు ఎన్ని బ్యాంకులు పెట్టినాదండగే!!

సూళ్ళూరుపేట   -బాబు

సవివరంగా చెప్పారు

ఎన్. టి. ఆర్. అపర్ధర్మ ప్రభుత్వంపై మీ సంపాదకీయం (జనవరి 11 తేది) హృద్యంగా వుంది. అపద్ధర్మ ప్రభుత్వమంటే ఏమిటి? అన్న విషయం సవివరంగా, అరటిపండు వలిచిపెట్టినట్లు విడమర్చి చెప్పారు. ఇటువంటి సున్నిత విమర్శలు ఇటీవల ఏ పత్రికలోనూ రావడంలేదు;

-కె. సరస్వతి, కె. నాగేశ్వరరావు
నార్తురాజుపాళెం

మేము-మీరు

త్యాగయ్య

త్యాగయ్య కృతులపై శ్రీమతి వరలక్ష్మి వ్యాసం (జనవరి 11) బాగుంది. త్యాగయ్య కృతులు విని ఆనందించడం తప్ప, ఆ మహానుభావుని జన్మ వృత్తాంతం తెలియని మాలోటి ఆరాధకులకు ఈ వ్యాసం ఎంతో ప్రయోజనకరంగా వుంది.

నెల్లూరు   -కె. వైదేహి
                    -ఆర్. భాగీరథి

పాత అప్పులు తీరలేదు; కొత్తగా ఎవరిస్తారు?

[illegible]

ఒక మధ్యతరగతి రైతు ఆవేదన

[illegible]

— సన్నకారు రైతు నిర్వచనాన్ని పదెకరాల పరిధికి పెంచాలి

— తీర ప్రాంతంలో పంటల బీమా పథకం ప్రవేశ పెట్టాలి.

— తుఫాను బాధిత రైతుల బ్యాంకి అప్పులు మాఫీ చేయాలి

— బంగారు అప్పులమీద వడ్డీ రేటు తగ్గించాలి

[illegible]

—కొనవ 11వ పేజీలో

తుమ్మగుంట ప్రాశస్త్యం

ప్లేస్ నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (Place names Society of India) [illegible]

ఊరూ – పేరు

[illegible]

—కొనవ 10 పేజీలో

కోటి రూపాయల తుఫాన్ సాయం గూడూరు డివిజన్‌లో బజారుపాలు?

తుఫాను బాధితులకు ప్రభుత్వం చేసే సహాయం సద్వినియోగమైతే అది సార్థకమే అవుతుంది. కాని ఏప్రాంతంలోనైనా, ఎవరికైనా దుర్వినియోగమైతే విచారించ తగిన సంగతే. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఆ సహాయాన్ని మింగేసే స్వార్థపరులు అడుగడుగునా కాచుకొని ఉంటూ సహాయాన్ని అభివృద్ధి కార్యాలలో, మంచిపనులలో వినియోగపడాల్సినదబ్బు గంగపాలు చేయడం కూడా జరుగుతుంటుంది. 1976 నుండి 1984 తుఫాను వరకు చూస్తున్నాము. ఓట్లకోసం ప్రభుత్వాల ధారాళంగా తుఫాను సహాయాలు పెంచుకుంటూ పోవడం, పెద్దిసొమ్ము చెరిసగమంటూ దారితు - అధికార్లు - కొన్ని చోట్ల ప్రజాసేవకుల పంపకాలు చేసుకొని బొంచేయడం; తమ కండ్లముందు జరుగుతున్న ఈ దోపిడీ దుర్వినియోగాలు చూసి ఓర్చుకోలేక ప్రజల్లో ఇతర వర్గాలు, నిజంగా నష్టపడిన వర్గాలు కడుపుమండటం జరిగిపోతూనే వుంది ఇంకొక ముఖ్యవిషయమేమిటంటే ఈ సహాయమనేది రాజ్యాంగం ప్రసాదించిన ఒక హక్కుగా ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడింది. అన్నకుంటే దౌర్జన్యానికి కూడా పూనుకుంటున్నారు.

ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డి ఈ సహాయాన్ని ఎక్కువగా మరిపాదుకుంటే, ఎన్టీరామారావుగారు దాన్ని మరీ మరీ పెంచిపారేశారు. చెన్నారెడ్డిగారు సహాయంచేసినప్పుడు ఎన్నికలు గిన్నికలు లేవు. కేవలం సహాయదృష్టితోనే చేశారు. అదే అతి అయ్యింది; అదిపీ తికి దారితీసింది. కాని ఇప్పుడు ఈ 1984 తుఫాను సహాయాన్ని రామారావుగారు పూర్తిగా ఎన్నికలకే వినియోగపెట్టుకున్నారు. 30 కిలోల బియ్యం; 250 రూపాయలడబ్బు; గుడ్డలు; రగ్గులు.... ఒక్క టేమిటి అన్నీ దోచిపెట్టినట్లు చేశారు. రామారావుగారి ఈ ఎలక్షన్ ఎత్తుగడకు జిల్లా ఉన్నతాధికార వర్గం సహాయసహకారాలు పూర్తిగా అందించారు. ఇట్లా ఎందుకు అనుకోవలసివస్తున్నదంటే

విత్తనాలు ఎరువులు మందులు 'సన్నకారు రైతులు' అక్కడికక్కడే అమ్మేసుకుంటున్నారా?

1983 ఎన్నికల సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి పేదవారికే కాకుండా, మొట్టమొదటిసారిగా రైతులకుకూడా సహాయం ప్రకటిస్తే, ఆ సహాయ పంపకం ఎన్నికలసాకుతో ఒక నెలముందే ఆపివేయబడింది; ఏమంటే నిర్బంధి ఎలక్షన్ ఏర్పాట్లకు అవసరంకాబట్టి సహాయకార్యక్రమాలు నిర్వర్తించలేమని చెప్పారు అదే మొన్న ఏమిజరిగింది? సూళ్ళూరుపేట మొదలు గూడూరు వరకు పోలింగు 27 తేది అయితే, 26 తేది వరకు తుఫాను సహాయ పంపకం నిరాఘాటంగా కొనసాగించారు. అదే కాంగ్రెస్ కొంపదీసిందని వారు వాపోతున్నారు. ఈనాడు వుండే ఆనాటి అధికారులే; అనాడు సహాయ పంపకానికి నిర్బంధికిలేని వెసలుబాటు ఈనాడు ఎట్లా కలిగింది? ఆనాడు వున్నది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈనాడు న్నది తెలుగుదేశం ప్రభుత్వం - అంతేనా తేడా? జిల్లా వున్నతాధికార్లు ఎన్నికల్లో తెలుగుదేశంపట్ల పక్షపాతం వహించారని గూడూరు డివిజన్‌లోని కాంగ్రెస్ వాదులు ఆరోపిస్తున్నారంటే, దాన్ని దురుద్దేశ్యంతో నిరాధారంగా చేస్తున్నారనగలమా?

రాజకీయమైన ఈ దశ్య వదిలేసి ఇక చెప్పదలచుకున్న అసలువిషయానికొస్తాము. సూళ్ళూరుపేట, నాయుడుపేట గూడూరు వాకాడు, వెంకటగిరి తాలూకాల్లో తుఫానులో దెబ్బతిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సరఫరా చేస్తున్నది. నెల్లూరు, కోవూరు, ఆత్మకూరుపేట వంటి తాలూకాల్లోకూడా ఈ సహాయం జరుగుతున్నది కాని, పైన వివరించిన తాలూకాలంత ఎక్కువకాదు. తుఫానుకు తీవ్రంగా గురైన తాలూకాలు కాబట్టి వాటికి ఎక్కువసహాయం జరుగుతున్నది; అది న్యాయంకూడా. కాని విచారకరమైన విషయమేమిటంటే, రైతులకు

—తరువాత 7 పేజీలో

ఓటిస్తామన్న వారికే ఎరువులు

వెంకటాచలం సమితిలో మరొక ఎరువుల కుంభకోణం

వెంకటాచలం సమితిలో తాజాగా మరొక ఎరువుల కుంభకోణం బయటకు పొక్కింది. తుఫాన్ దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీగా యూరియా సరఫరా చేస్తూంది. రెండున్నర ఎకరాలోపల రైతులలో ఎందరికి అవసరమైతే అంతమేర పంపకం చేయగలిగిన యూరియాను ప్రభుత్వం సరఫరా చేసిందట. ఇతర సమితులలో ఈ ఎరువులను గ్రామాలవారీగా విభజించి, విడిఓల ద్వారా దరఖాస్తులు స్వీకరించి, వ్యవసాయ డెమాన్‌స్ట్రేటర్ చేతిమీదుగా పంపకం జరిపిస్తున్నారు. కాని వెంకటాచలం సమితిలోమాత్రం పంపకం బాధ్యతను అధ్యక్షులవారే స్వయంగా స్వీకరించారట.

పంటమార్పిడి పథకం క్రింద యూరియాను 87-50 రూపాయలకు అమ్మాలని ప్రభుత్వ ఆదేశం, అంటే బస్తాకు 70 రూపాయల వరకు మిగులుతుంది, ఈ ఎరువులను వెంకటాచలం రాజకీయాలకు "ఎర"గా వాడుకుంటున్నారని గ్రామాలలో అనుకుంటున్నారు. సమితి అధ్యక్షుడు ఏకసూత్ర కార్యక్రమం ఒకటి రూపొందించి, "మాకు ఓట్లేసిన వారికే ఎరువుల మూటలు" అంటున్నారని రైతులు చెప్తున్నారు.

మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో

జిల్లా వార్తలు

కాంగ్రెసు మెజారిటీ వచ్చిన గ్రామాలలో ఒక్క బస్తాకూడా పంచేదిలేదని ఆయన నిష్కర్షగా చెప్తున్నాడట, తెలుగుదేశంలో కూడా తన అనుయాయులమనుకున్నవారికే 'చీటీ'లు వ్రాసి ఇస్తున్నాడట.

ఎరువుల గోల్మాల్ వ్యవహారంలో ఇది మొదటిదైతే, రెండవది ఇంకొకటుంది. వెంకటాచలం సమితికి ఎరువులు సరఫరాచేసే బాధ్యతను మార్కెఫెడ్‌కు అప్పగించారు. బి. డి. ఓ., ఎంత అడిగితే అంత ఇవ్వమని ఆదేశమట. వారిదగ్గరనుంచి ఎప్పుడెప్పుడు ఎంతెంత స్టాకు తీసుకుంటున్నారో, అది ఎక్కడకు పోతున్నదో ఎవరికి తెలియదు. అంతా పరమరహస్యంగా జరిగిపోతూంది. నెల్లూరు నుంచి బయలుదేరే లారీలలో కొన్ని గ్రామాలకు చేరుతుంటే, కొన్ని అడ్డదారులలో ఎరువులంగళ్లకు చేరుతున్నాయన్న ఆరోపణకూడా వినవస్తున్నది. ఇందులో నిజానిజాలు తెలుసుకుందామంటే ఏ అధికారీ పెదవి విప్పడంలేదు, సమితిలోకాని, వ్యవసాయశాఖలో కానీ అసలు ఎన్ని టన్నుల పంపకం జరిగిందన్న లెక్క, పక్కాకూడా వున్నట్లులేదు. మార్కెఫెడ్ అధికారులతో మాటవరుసకు లేదు.

వెంకటాచలం సమితికి ఎరువుల గోల్మాల్‌కు దగ్గరి చుట్టరికంవుంది. గతంలో సూపర్‌ఫాస్ఫేట్ స్వాహా కార్యక్రమం ఒకటి బయటకు పొక్కింది; ఆ తర్వాత డై అమ్మోనియం ఫాస్ఫేట్ ఎరువుల వాటాపై తీర్ధమై అలజడి రేగింది, ఈ రెండు కుంభకోణాలలో అధికారులతోపాటు, రాజకీయ ముఖ్యలకు కూడా ప్రమేయంవుందని బయటపడింది. కాని ఈ సమితికి చెంది, జిల్లాస్థాయి పదవిలోవున్న ఒక నాయకమ్మన్యుడి ఆశీర్వాదం ఫలితంగా అవి అణగంటి పోయాయి. ఇప్పుడు తాజా యూరియా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కలెక్టరు గతంలోవలె వదిలేస్తుందో, విచారణజరిపించ గలుగుతుందో, ఎన్నికల సమయం కాబట్టి, తెలుగుదేశం ముఖ్యులతోకూడిన గోల్మాల్ కాబట్టి ఉదాసీనంగా వ్యవహరిస్తుందో చూడాలి.

గూడూరు ఇంటిపన్ను గోడు

గూడూరు మునిసిపాలిటీలో ఇటీవల ఇంటిపన్ను విచక్షణ లేకుండా పెంచేశారని గగ్గోలుగా ఉంది. ముఖ్యంగా పేదసాదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులమీద ఈ భారం ఎక్కువగా వేశారట, ఇంతకుముందు ఏటువంటి పన్నూలేని పూరిళ్ళమీదకూడా ఇంటిపన్ను వేశారని; వాల్యుయేషన్ చేయడంలో చాలా గోల్మాల్ జరిగిందని పిర్యాదు.

ఇంటిపన్ను యింతగా పెంచేస్తుంటే కౌన్సిలర్లు ఏమిచేస్తున్నారు?

——

నెల్లూరు నలుచెరగుల్లో
విహార్యకుడు

జి. వి. అప్పనీతి

కలకలాలుగా, హాహాపిరాలుగా బహుముఖాలుగా విరబడుతున్నది. అవి అన్నీ నొక్కిపోకుండా అనిపిస్తున్నది [illegible] తెలుసుకోవాలనుకుండా [illegible] వల్ల చేత దింపం పరంపలని స్త్రీ కీర్తి ఎంతగా వ్యాపిస్తుందో ఊహించండి.

వర్షం వానలైతే మంచిదే; కాకుంటే పాత వర్షిక తప్పదు.

అధికారివర్గం

నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ కె. నాగేశ్వరరావు ల్యాండ్ [illegible] డిప్యూటీ కలెక్టరుగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పెరిఫెరియల్ నుండి డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు ఎం.ఎస్‌సి., పిహెచ్. డి. నియమింపబడినారు.

బదిలీ అయిన నాగేశ్వరరావు సంగతి ఏమి చెప్పమంటారా? దీనిపై డాక్టర్ నాగేశ్వరరావు యువకుడు, డైరెక్టు రిక్రూట్ అట.

o o o

నెల్లూరు ల్యాండ్ రిఫారమ్స్ తాసిల్దారు శ్రీ వి. వి. మోహన్ నాయుడుపేట తాసిల్దారుగా మార్చబడినారు.

మరొక డాక్టరేట్

విద్యానగర్ కాలేజి తెలుగులెక్చరర్ శ్రీ మందిరం హరి ప్రసన్నాంజనేయులుకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేసింది. [illegible] సకలాకల్పము' అనే అంశంపై ఆయన [illegible] వ్యాసం సమర్పించారు.

సభలు

లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశం 20 తేది టౌనుహాలులో జరుగుతుంది. [illegible] 'పెద్ద సింహాలు' [illegible]

o o o

వ్యర్థియ [illegible] పట్టాభిరామరెడ్డి జయంతి 20 తేది, వేదం వెంకట్రాయ శాస్త్రి జయంతి 21 తేది టౌనుహాల్ బిల్డింగ్సులోను; 27తేది రామాయణ ప్రశస్తి సభ లక్ష్మీనారాయణలోను జరుగుతాయి. రెడ్డి జయంతిలో శ్రీ వి. ఎస్. రాఘవన్, శాస్త్రిగారి జయంతిలో వేదం వెంకటాచలశాస్త్రి రామాయణ ప్రశస్తిలో శ్రీ మోక్ష [illegible] ప్రసంగించి సన్మానాలు స్వీకరిస్తారు. వర్ధమాన సమాజం ఈ సభ నిర్వహిస్తుంది.

మరణం

గూడూరు పైకా మిత్రుడు శ్రీ బండి [illegible] రెడ్డి తండ్రి [illegible] రెడ్డి (85) 14తేది స్వగ్రామంలో దివంగతులైనారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

నెల్లూరు బజారు

మొలగొలకులు	పాతవి	1400.00
,,	(కొత్తవి)	1250.00
మసూరి	,,	1300.00
ఐ. ఆర్. 20		1350.00
2508		1350.00

మిల్లర్ల పరిభాషలో ఇవన్నీ 'క్లాస్' క్వాలిటీ ధాన్యంరేట్లు.

——



పట్టాభి మృతి

ఎం. ఎల్. ఎ. గా, సమితి అధ్యక్షుడుగా, ఎల్. ఎం. బి. ప్రెసిడెంటుగా, విజయాలు [illegible] మూడు దశాబ్దాలు [illegible] రంగంలో [illegible] సమితిలోని ఉప్పలపాడు [illegible] శ్రీ [illegible] పట్టాభి రామస్వామి చౌదరి ([illegible]) కొంతకాలంగా అస్వస్థులై [illegible] 10 తేది ఉదయం స్వగ్రామంలో [illegible].

ఆయనకు భార్య, [illegible] కుమారుడు, ముగ్గురు కుమార్తెలు [illegible]. ఆయన రెండవకుమారుడు రమేష్ (22) లివర్ వ్యాధితో [illegible] తేది [illegible].

పట్టాభి [illegible] మనిషి, [illegible] తత్వ [illegible] కాంగ్రెస్‌వాదిగానే వుండిన పెద్దమనిషి. పట్టాభి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

కోవూరు రైతులపై తె. దే. 'నీళ్లవల'?

వెంకటాచలం సమితిలో రైతులందు ఎదుర్నుం 'ఎత' వేస్తుంటే, కోవూరు తాలూకా తె. దే. నాయకులు రైతులపై నీళ్ళ 'వల' విసురుతున్నారట. రైతులందరూ తమ పక్షంగా వోటేస్తామని హామీ ఇస్తే కలిగిరి రిజర్వాయరు నీళ్ళను రెండవ పంటకు ఇప్పించగలమని వాగ్దానం చేస్తున్నారట.

కలిగిరి చెరువు నీళ్ళు జోనల్ పద్ధతి క్రింద రొటేషన్‌గా విడుదలచేస్తుంటారు. ఇప్పుడు ఈ ప్రకారం అల్లూరు పురిణి ఇందుకూరు చెరువులకు నీళ్ళు ఇవ్వవలసి వుంది. అయితే అల్లూరు స్థానంపై ఇంకా ఆశ చావని పెద్దలు రైతులను పిలువనంపించుకుని, తెలుగుదేశానికి ఓట్లు వేస్తామని గట్టిహామీ ఇస్తే రెండవ పంటకు నీళ్లిస్తామని వాగ్దానం చేస్తున్నారట.

నీళ్ళు ఇచ్చేదే నిజమైతే, రేపాల కొత్తకాలువ, రేపాల కొత్తలింక్ కాలువలకు రెండవపంటకు నీళ్లు వదలవలసి వుంటుంది. అల్లూరు నియోజకవర్గంలోని సగభాగం గ్రామాలు దీనివల్ల లబ్ధిపొందుతాయి. జోనల్ పద్ధతికి భిన్నంగా నీరిస్తే 7, 8, 9 జోన్లకు చెందిన చీకంగుంటపాలెం, గోగులపల్లెవరకు వున్న చెరువులకు నీళ్లు పారవు. ఇవి కోవూరు గ్రామాలు.

కాని, తెలుగుదేశం నాయకులంతా నియోజకవర్గంలోని సగభాగం పైగా గ్రామాలకు నీళ్ళు ఇచ్చిన కీర్తి దక్కుతుంది. నీళ్ళ వస్తున్న ఈ 'నీళ్ళ వల'లో ఇప్పటికే చాలా గ్రామాల రైతులు చిక్కుకుపోయారనికూడా చెప్తున్నారు.

అయితే సాంప్రదాయంగా వస్తున్న జోనల్ విధానాన్ని, నీటిసరఫరా పద్ధతిని పెద్ద ఎట్లా మార్పు చేయబోతారో [illegible] గంలో అర్థంకావడంలేదు. ఇది పి. డబ్ల్యు. డి. అధికారుల చేతనయ్యే పనికాదు. రైతు సంఘాలు, కలెక్టరు తదితరులు కలిసి చేసే పంపకం. ఈ రైతులకు బెజవాడ పాపిరెడ్డిగారి అభయహస్తంకూడా లభించిందని, కొన్ని గ్రామాలకు శాశ్వత నీటిపారుదలం జోన్ క్రింద ప్రకటింపచేయగలనని ఆయన మాట ఇచ్చారని కూడా చెప్తున్నారు. అందులో నిజానిజాలు తెలియవు.

ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేస్తున్న ఇటువంటి వాగ్దానాలు "[illegible]" కాకుండా చూడవలసిన బాధ్యత కలెక్టరుపైవుంది.

అభ్యర్థుల సమస్య అయోమయం

ఏ కాంగ్రెస్ గూర్చి వ్రాయడానికి కొత్తగా ఏముంది: అభ్యర్థుల విషయం అంతా అయోమయం అనిపిస్తే, తెలుగుదేశం సంగతికూడా ఇదమిత్థంగా వ్రాయగలిగిన స్థితిలో లేము. అసెంబ్లీ ఎన్నికలు రాబోతూ వున్నాయి; ఒక తె. దే. మిత్రునికి నాయకుడు వ్యాఖ్యానించినట్లు ముఖ్యమంత్రి శ్రీ రామారావు "ఆపరేషన్ వైజాగ్" ప్రారంభించిన రాజకీయాలు మొదలు పెట్టారు కాని, కాంగ్రెస్ సాంప్రదాయం ప్రకారమైతే పార్టీలో ఎన్నికల జరిగేట్లుంటే ఏ ఏ నియోజకవర్గాల్లో అభ్యర్థులను గూర్చిన అన్వేషణ, నిర్ణయ తతంగం ప్రారంభమైనది. కేంద్రంలో జరిపిన ఆశ్చర్యకరమైన పరాజయంలో అభ్యర్థి ఎవరైందీ తెలియనీయకుండా చేసిన, ఈ కార్యకలాపాలు ముందుగా ప్రారంభించినందువల్ల వుంటే సారకరం కాదు. కష్టపడితే తెలియవచ్చేది రామారావుగారు వియోగోత్సాహంతో ఈ తంతును చాలా ముందుగా ప్రారంభించేవారు కాబట్టి కాంగ్రెస్ వెనుకబడిపోయినట్లనిపిస్తున్నది. అది ఎన్నికలపోరాటకు గుర్తు. ఇంకా పూర్తిగా కోలుకోని మాట నిజమే అయినా, అభ్యర్థులను నిర్ణయించుకోలేనంత అస్వస్థంగా లేదు.

కొన్నెట్ల కాలంతో, పత్రికా ప్రకటనలతో అభ్యర్థుల నిర్ణయ పద్ధతిలో పని అమలు పరిచిన తెలుగుదేశంకూడా అనాదిగా ఒక్కసారికూడా అభ్యర్థి అన్వేషణగా నిర్ణయించిన సూచనలు కనపడవు. ఒకవేళ నిర్ణయం పూర్తి అయినా, కాంగ్రెస్ అభ్యర్థుల సంగతి తేలేవరకు రామారావుగారు తమ జాబితాను బయటపెడతారనుకోము. అంత 'దేశం' టికెట్ వుంటే అంధ్రదేశంలో ఎక్కడైనా గెలువవచ్చునే ఆత్మవిశ్వాసం తెలుగుదేశంవారికి కలిగినట్లుంది. అందువల్లనే ఆనం భక్తవత్సలరెడ్డి, రామనారాయణరెడ్డిగారలు నెల్లూరు-సర్వేపల్లి–నాయుడుపేట సీట్లను తమ దరఖాస్తుల్లో కోరుకుంటూ జిల్లాలో ఏ నియోజకవర్గమిచ్చినా పోటీకి సిద్ధమేనని రామారావు

ఎన్నికలు: తెలుగుదేశం అధ్యాయం

వరకు తెలుగుదేశం అభ్యర్థిత్వాలు ఆశించేవారు అగాధిరాశం మధ్య కొట్టుమిట్టాడుతూ, నెల్లూరు హైదరాబాదుల మధ్య అనుగోస్తూ ఆరాటంతో కాలం గడపవలసిందే.

ఒక్కోస్థానానికి తెలుగుదేశం దరఖాస్తుదారుల పోటీ ముమ్మరం కాంగ్రెస్‌లో కూడా ఏనాడూ లేదేమోనని పిస్తుంది. 1937 లో చీపురుపుల్లకు కాంగ్రెస్ పేరుపెట్టి నిలబెట్టినా గెలుస్తుందనే సామెత వుండేది. 1946 లో, 1978 లోనూ అంతే అయింది. తెలుగుదేశానికి సంబంధించి ఈ ఎన్నికల అవిధంగానే వుందని ఆశ. అందువల్లనే తెదే అభ్యర్థిత్వంకోసం ఇంతరద్దీ గారికి వాగ్రహంగా చెప్పుకున్నట్లు వదంతి. ఈ విషయం ఎందుకు వేదహరించవలసివస్తున్నదంటే, తెలుగుదేశం టికెట్ విలువ ఎంతగా పెరిగిపోయివుందో తెలియజేయడానికే.

పాపం తెలుగుదేశం జిల్లా నాయకులు వలిగి చస్తుంటేది ఎక్కడంటే తమ భాగానికి ఒక్కొక్కరికి ఎన్ని సీట్లు వస్తాయో తెలియక నే; పార్లమెంటులో మామూలు గెలుపు లభించి వుంటే రామారావుగారు వీటిచేతికో వుంచవలసివచ్చేదికాని, ఇప్పుడు ఆయన కానన్ని వీరి శిరసావహించవలసిన స్థితి కలిగింది. మంత్రి శ్రీనివాసులురెడ్డికి తనకొక్కడికేనా, లేక కవీనం గూడూరు, సూళ్ళూరుపేట లైనా తన అభ్యర్థులకు ఇస్తారా లేదా అనేది సందేహం. ఆనం వాళ్ళకు టంగుటూరు వున్న తమ ఇద్దరికైనా వస్తాయా లేదా అనేది అనుమానం. నాసిరెడ్డిగారికి పార్లమెంటు సీటుతోనే సరా అనేది తెలియదు. జీ వ, భేర్మెను దగ్గర బాలచెన్నయ్యవంటివారు కేవలం వువగ్రహాలు కాబట్టి వారి విషయం ఆలోచించవలసిలేదనిపిస్తుంది. స్థూలంగా పరిశీలిస్తే పరిస్థితి ఇది.

ఇక నియోజకవర్గాలవారీగా పరిశీలనకు పూనుకుంటే- పోటీచేయడం ఎక్కడనేది పార్టీ తన అభిమతానికి వదలిపెడితే ఉదయగిరి బి జె పి వెంకయ్యనాయుడుగారిదే. గంగవరపు తిరుపతి నాయుడుగారు వెంకయ్యనాయుడ్ని ఆత్మకూరుకు రమ్మని పోరుచేస్తున్నట్లుంది కాని, చిన్నినాయుడికి ఆత్మకూరుమీద మనసు పోతున్నట్లులేదు, ధనికుల సింహాసనపు చాక్యదరించి, వ్యక్తిత్వంతో ఢిల్లీనుండి అన్న రాకకోసం హైదరాబాదులో నిరీక్షిస్తుండి ఉన్నారు. ఉదయగిరి మొదటి అవకాశం వెంకయ్యనాయుడిది; ఆయన కాకుంటే ధనెంకుంది,

కావలి పార్టీ టికెట్ డాక్టర్ ప్రభాకర నాయుడిదేనని గట్టి పుకారు. ఆయన వెనుక వెంగళరావు, సుబ్బానాయుడు వగైరా గ్రైరాలందరా వున్నారట పార్టీ అవకాశం కనుకేదనే ధీమాతో కొందరు ఇయును హైదరాబాదు నుంచి దిగి ప్రచారంకూడా ప్రారంభించారట.

ఆత్మకూరు జనతాభాగానికి రావాలని శ్రీ జి. వి. కొండయ్యగారి పట్టుదలట; దానికోసం ఆయన నవాపతి ఢిల్లీకి పోయివున్నాడట. జనతా భాగానికివస్తే అభ్యర్థి కొండయ్యే. ఇక తెలుగుదేశం అభ్యర్థిత్వానికి అనేకమంది ప్రయత్నం; అందులో కొండయ్యగారి కుమారుడు రామమూర్తికూడా వున్నాడట, తీవ్ర ప్రయత్నంలో వున్నాడంటారు. మంత్రి తనయులిద్దరి ప్రయత్నం తీవ్రంగానే వుంది కాబట్టి ఎవరికొచ్చినా వదలి ఇంట్లోనే వుంటేది కాబట్టి చివరకు వరకన్నా సత్యనారాయణకే అవకాశముంటుంది. కాని మాస్టి నిర్ణయ తల గల్లి అమ్మయ్య యుడు? రెండేళ్ల నుంచి నిర్మాణాత్మకంగా కనిపెట్టుకొని వున్న వై. బి. నాయుడు? గంగాధరం గారి పేరు ప్రస్తావనకువస్తున్నది; ఆయన సంగతి? అందరి అభ్యర్థిత్వాలను మించి స్వంత అడబిడచు డాక్టర్ వసుంధర?

అల్లూరుకొక్కటి హోయి: వివాదం లేకుండా కుత్రంగా పరిష్కారమైపోయింది, కోవూరు అంతే, మంత్రికి పార్టీలో ఎదురులేదు,

